సేవారత్న అవార్డు ప్రదానం



మల్లాపూర్: సేవారత్న నేషనల్ 2024 అవార్డును నాచారం వీఎస్టీ కాలనీకి చెందిన మాజీ సైనికుడు మామిడాల సంతోష్‌రెడ్డి అందుకున్నారు. నగరంలో జరిగిన బహుజన సాహిత్య అకాడమీ 7వ తెలంగాణ రాష్ట్ర కాన్ఫరెన్స్‌లో బహుజన సాహిత్య అకాడమీ (బీఎస్ఏ) జాతీయ అధ్యక్షుడు నల్లా రాధాకృష్ణ చేతుల మీదుగా ఈ అవార్డును అందుకున్నారు. అనంతరం నల్లా మాట్లాడుతూ.. దేశంలోని 27 రాష్ట్రాలు, ప్రపంచంలోని 8 దేశాల్లో బహుజన సాహిత్య అకాడమీ పనిచేస్తుందన్నారు. ప్రతి ఏటా సంఘ సేవకులు, ప్రజా ఉదమ్యకారులు, కవులు, రచయితలకు స్వచ్ఛంద సంస్థలకు అవార్డులను అందజేస్తున్నట్లు వివరించారు. రాష్ట్ర అధ్యక్షుడు గౌతమ్, మాజీ ఎంపీ డాక్టర్ సుగుణకుమారి, మామిడాల రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

స్టాండింగ్ కౌన్సిల్ సభ్యుల ఎన్నిక ఏకగ్రీవం



ఉప్పల్: చిలుకానగర్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్‌ముదిరాజ్ జీహెచ్ఎంసీ స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సోమవారం కార్పొరేటర్ మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్‌రావు, జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మిలను కలిసి శాలువాతో సత్కరించి, పండ్ల బుట్టలు అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. మూడేళ్ల తన పనితనాన్ని గుర్తించిన బీఆర్ఎస్ అధినేతలు తనకు ఈ అవకాశాన్ని ఇచ్చినట్లు తెలిపారు. తన వెన్నంటి ఉండి సహకరిస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు, డివిజన్ ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఐక్యంగా హక్కులు సాధించుకోవాలి



కుషాయిగూడ: ఐక్యంగా ఉండి హక్కులు సాధించుకోవాలని ఆల్ ఇండియా కుమ్మర్ ప్రజాపతి మహాసంగ్ తెలంగాణ రాష్ట్రశాఖ అధ్యక్షుడు మిరుదొడ్డి శివానంద్ అన్నారు. చర్లపల్లి శాలివాహన (కుమ్మరి) సంఘం ఆధ్వర్యంలో సోమవారం వనభోజన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ.. మన కులవృత్తిని కొనసాగిస్తూనే.. అన్ని రంగాల్లో రాణించాలన్నారు. సామాజిక, రాజకీయంగా తగిన గుర్తింపు సాధించే దిశగా అందరూ కృషి చేయాలన్నారు. చర్లపల్లి కుమ్మరి సంఘం అధ్యక్షుడు బాలరాజు, ప్రధాన కార్యదర్శి నాదం, రవి, మల్లేష్, యాదగిరి, రాజు, మహేష్, బాలరాజు, సురేష్, రాము, వినోద్, నరేందర్, లింగమ్మ, శాంతమ్మ, అనసూయ, యాదమ్మ, సత్తెమ్మ, లక్ష్మి తదితరులున్నారు.

కరాటేలో విద్యార్థుల ప్రతిభ



బోడుప్పల్: సికింద్రాబాద్‌లోని క్లాసిక్ ఫంక్షన్‌హాల్ జరిగిన విక్టరీ చోటకన్ కరాటే ఓపెన్ నేషనల్ లెవెల్ కుంగ్ ఫ్యూ, కరాటే చాంపియన్‌షిప్‌లో బోడుప్పల్ విద్యార్థులు సత్తా చాటారు. సన్‌ఫైటర్స్ కుంగ్ ఫ్యూ ఇంటర్నేషనల్ అకాడమీ ఇండియా ఆధ్వర్యంలో 15 మంది విద్యార్థులు పాల్గొని పతకాలు సాధించినట్లు సంస్థ డైరెక్టర్ నందప్రసాద్ వెల్లడించారు. బోడుప్పల్‌లో సోమవారం ఆయన మాట్లాడుతూ.. షాహిద్ భాషా, వెంకటేష్, రిశ్వేరగౌడ్, ఇందు, వశీకరణ్‌రెడ్డి, రిషిక, శివ, వరుణ్ బంగారు పతకాలు సాధించినట్లు వివరించారు. లవణ్‌కుమార్, ద్రోహన్‌రెడ్డి, దినేష్, శశాంత్, సిల్వర్, సవర్య బ్రౌంజ్ సాధించగా వారిని ఆయన ఈ సందర్భంగా అభినందించారు.

ఘనంగా స్కూల్ గ్రాడ్యుయేషన్ డే

గౌతంనగర్: గౌతంనగర్ డివిజన్‌లోని భాష్యం లిటిల్ ఛాంప్స్ స్కూల్‌లో ప్రీ ప్రైమరీ గ్రాడ్యుయేషన్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ శ్రీకాంత్ హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించి చిన్నారులకు పట్టాలను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. విద్యార్థులు ఉన్నతంగా ఎదగాలంటే ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు కూడా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. స్కూల్ సీఈఓ చైతన్య, జెడ్ఈఓ మార్కండేయులు, ప్రధానోపాధ్యాయురాలు కోమలి, సమన్వయకర్త వనిత, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పెద్ద చెరువును సందర్శించిన జోనల్ కమిషనర్



హబ్సిగూడ: హబ్సిగూడ డివిజన్ పరిధిలోని రామంతాపూర్ పెద్దచెరువును ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ ముకుంద్‌రెడ్డి సందర్శించి చెరువు చుట్టూ.. పర్యటించి పరిశీలించారు. చెరువు సుందరీకరణకు చర్యలు తీసుకుంటామని, ఆధునిక పద్ధతిలో చెరువు అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఉప్పల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు, ఈఈ నాగేందర్, ఏసీపీ వెంకటరమణ, డీఈఈ చందన, సిబ్బంది తదితరులున్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

అల్వాల్: అల్వాల్ డివిజన్ దినకర్‌నగర్, శ్రీనివాసనగర్‌లో కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్‌రెడ్డి అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీల్లో పారిశుద్ధ్యం, దోమల బెడద, ఓపెన్ డ్రైన్, రోడ్లు తదితర సమస్యలను కాలనీవాసులు కార్పొరేటర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కాలనీల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆమె అధికారులకు సూచించారు. డీఈఈ రంజిత్, ఏఎంఓహెచ్ నిర్మల, ఎస్ఎస్ ప్రభాకర్, ఎస్ఎఫ్ఏ బాలరాజు, వర్క్ ఇన్‌స్పెక్టర్ రామారావు, చందు, జలమండలి శేఖర్ పాల్గొన్నారు.

ఈటలను కలిసిన బీజేపీ నేతలు



మల్లాపూర్: మల్కాజ్‌గిరి పార్లమెంట్ అభ్యర్థిగా ఈటల రాజేందర్‌ను బీజేపీ అధిష్టానం ప్రకటించిన సందర్భంగా సోమవారం మల్లాపూర్ డివిజన్‌కు చెందిన బీజేపీ నేతలు రాజేందర్‌ను కలిశారు. మల్లాపూర్ డివిజన్ బీజేపీ ప్రధాన కార్యదర్శి ముత్యంరెడ్డి, రాములునాయక్, ప్రజాపతి వెంకటేష్, శ్రీకాంత్‌రెడ్డి, సతీష్‌గౌడ్, బోదాసు మాధవి పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరిలో సేవాభావన ఉండాలి

కుషాయిగూడ: ప్రతి ఒక్కరిలో సేవాభావన ఉండాలని చర్లపల్లి ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు షాలిని, శోభారాణి అన్నారు. తమ తల్లిదండ్రులు వెంకటేశం గుప్తా, రుక్మిణమ్మల జ్ఞాపకార్థం రవీందర్‌నాథ్‌గుప్తా, అరుణ, శ్వేత చర్లపల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు దుస్తులను అందజేశారు.

దేశ ఆర్థిక వ్యవస్థలో ఎంఎస్ఎంఈల పాత్ర కీలకం

- చర్లపల్లిలో ఆకట్టుకున్న పారిశ్రామిక ప్రదర్శన
- సీఐఏలో ప్రారంభమైన ఎంఎస్ఎంఈ -2024 ఎక్స్ పో



జ్యోతి ప్రజ్వలన చేసిన సిడ్బి జీఎం రాజేంద్ర అస్థానా, సీఐఏ అధ్యక్షుడు గోవిందారెడ్డి

కుషాయిగూడ: దేశ ఆర్థిక వ్యవస్థలో చిన్న తరహా సూక్ష్మ పరిశ్రమ (ఎంఎస్ఎంఈ)ల పాత్ర కీలకమని స్మాల్ ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (సిడ్బి) హైదరాబాద్ రేంజ్ జీఎం రాజేంద్ర అస్థానా అభిప్రాయపడ్డారు. సీఐఏ ఆధ్వర్యంలో చర్లపల్లి పారిశ్రామికవాడలోని చర్లపల్లి ఇండస్ట్రీయల్ అసోసియేషన్ ఆడిటోరియంలో మూడ్రోజుల ఎంఎస్ఎంఈ–2024 ఎక్స్‌పోను సోమవారం ఆయన ప్రారంభించి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. లక్షల మంది నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్న ఎంఎస్ఎంఈల మనుగడకు కావాల్సిన సంపూర్ణ సహకారాన్ని సిడ్బి అందజేస్తుందన్నారు. మాటిగేజ్, కోలాట్రల్ లేకుండా రుణాలు అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. 25 శాతం ఎఫ్‌డీఏ సెక్యూరిటీతో వందశాతం రుణాన్ని అందజేస్తూ.. ప్రోత్సాహం అందిస్తున్నట్లు వివరించారు. భవిష్యత్తులో ఎంఎస్ఎంఈ యూనిట్లు మరింత పురోగతి సాధించాలని ఆయన ఆకాంక్షించారు. దీనికి కావాల్సిన పూర్తి తోడ్పాటును సిడ్బి అందజేస్తుందని హామీ ఇచ్చారు. అనంతరం ఎక్స్‌పోలో ఏర్పాటు చేసిన 105 స్టాల్స్‌ను సీఐఏ అధ్యక్షుడు గోవిందారెడ్డి, టిఫ్ రాష్ట్ర అధ్యక్షుడు సుధీర్‌రెడ్డి, పెట్సియా అధ్యక్షుడు భాస్కర్‌రెడ్డిలతో కలిసి సందర్శించారు. సిన్మియాస్ చైర్మన్ జె. రోషిరెడ్డి, సీఐఏ సెక్రటరీ చంద్రశేఖర్‌రెడ్డి, ఎం.వి.ఎస్ మూర్తి, ఫేజ్–3 అధ్యక్షుడు రమేష్, గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

ఐటెక్స్ తరహాలో సెంటర్ ఏర్పాటు చేయాలి



వెస్ట్ హైదరాబాద్‌లో ఐటెక్స్ మాదిరిగా ఈస్ట్ హైదరాబాద్‌లో కూడా ఓ ఎగ్జిబిషన్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలి. ఎక్స్‌పోల నిర్వహణకు సరైన సెంటర్ లేకపోవడంతో వందకు మించి స్టాల్స్‌ను ఏర్పాటు చేసుకులేకపోతున్నాం. ఐటెక్స్ తరహాలో ఓ సెంటర్ ఏర్పాటు చేస్తే 500 స్టాల్స్ వరకు ఏర్పాటు చేసుకునే అవకాశం ఉంటుంది. దీనిపై టీఎస్ఐఐసీ, రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించాలి.

– సుధీర్‌రెడ్డి టిఫ్ రాష్ట్ర అధ్యక్షుడు

మార్కెటింగ్‌కు ఎక్స్‌పోలు దోహదం



సుమారు 12 ఏళ్ల తర్వాత పారిశ్రామిక ప్రదర్శన ఏర్పాటు చేశాం. ఈ ప్రదర్శన ప్రతి ఏడాది ఏర్పాటు చేయాలని భావిస్తున్నాం. చర్లపల్లి పారిశ్రామికవాడలో తయారు చేసే ఉత్పత్తులకే ఎక్స్‌పోలో ప్రాధాన్యం కల్పించాం. 105 స్టాల్స్ ఏర్పాటు చేసి అన్ని వసతులు కల్పించాం. ఎంఎస్ఎంఈల ఉత్పత్తులను డిస్కౌంట్‌లపై నేరుగా పారిశ్రామికవేత్తలకే అందజేస్తే బాగుంటుంది. రుణాలు అందించే క్రమంలో బ్యాంకులు కూడా కొంత వెసులుబాటును ఇచ్చి ఎంఎస్ఎంఈలను మరింత పటిష్టం చేయాలి.

– గోవిందారెడ్డి సీఐఏ అధ్యక్షుడు

ప్రజలిచ్చిన విశ్వాసంతో ఆరు గ్యారంటీల అమలు



మాట్లాడుతున్న మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు

ఉప్పల్: ప్రజలిచ్చిన విశ్వాసంతోనే ఆరు గ్యారంటీలను కష్టమైన, నష్టమైనా అమలు చేస్తున్నామని మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు అన్నారు. పార్లమెంట్ ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ పార్టీ గల్లంతు అవుతుందన్నారు. సోమవారం ఉప్పల్ బగాయత్‌లోని ఉప్పల్ నియోజకవర్గ ఇన్‌చార్జి పరమేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన మల్కాజిగిరి పార్లమెంట్ సన్నాహక, కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. భవిష్యత్తులో తెలంగాణను గొప్ప రాష్ట్రంగా చూడలన్నదే తమ లక్ష్యమన్నారు. మోదీని ఢీ కొనలాంటే రాష్ట్రంలో మెజారిటీ సీట్లను అందించే బాధ్యత మనపై ఉందన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో 15 నుంచి 16 వరకు సీట్లు సంపాదిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీతో మాట్లాడి ట్రిబుల్ ఆర్‌ను తీసుకొచ్చామని, చేనేత కార్మికులకు చేయూత నిచ్చేలా ట్రెనింగ్ ఇన్‌స్టిట్యూట్‌ను తీసుకొచ్చినట్లు వివరించారు. ప్రధానంగా పోటీ బీజేపీ కాంగ్రెస్ మధ్యనే ఉంటుందన్నారు. జిల్లా అధ్యక్షుడు హరివర్ధన్ రెడ్డి, కార్పొరేటర్లు మందుముల రజిత పరమేశ్వర్‌రెడ్డి, బొంతు శ్రీదేవి, స్వర్ణరాజ్, కంది ఆగిరెడ్డి, గిరిబాబు, ఎస్సీసెల్ నాయకులు, పీసీసీ అధికార ప్రతినిధి తౌఫిక్, మోహన్‌రెడ్డి, జగన్ తదితరులు పాల్గొన్నారు.

'ప్రజావాణి'లో సమస్యలు పరిష్కరించండి

మల్కాజిగిరి: ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన సమస్యలను పరిష్కరించాలని మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రవణ్ సర్కిల్ డీసీ రాజును కోరారు. డివిజన్ పరిధిలోని కొన్ని కాలనీల్లో ఆస్తిపన్ను ఎక్కువగా వచ్చిందని సమస్య పరిష్కరించాలన్నారు. ధరణికాలనీలోని శ్మశానవాటికలో డెత్ సర్టిఫికేట్ తీసుకోవడానికి రశీదు ఇవ్వలేదని ఆయన దృష్టికి తీసుకొచ్చారు. గ్రీన్ వేస్ట్ లిఫ్టింగ్ కోసం అదనపు వాహనాన్ని కేటాయించాలని, దుర్గానగర్ నాలా డీస్టింగ్ పనులు చేపట్టాలని కోరామన్నారు.

వినతిపత్రం అందజేత



రాచకొండ సీపీకి వినతిపత్రం అందజేసిన బార్ అసోసియేషన్ ప్రతినిధులు

కుషాయిగూడ: జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ జ్యూరిడిక్షన్‌ను మార్చాలని కోరుతూ.. సోమవారం మల్కాజిగిరి బార్ అసోసియేషన్ ప్రతినిధులు రాచకొండ సీపీ తరుణ్‌జోషిని కలిసి వినతిపత్రం అందజేశారు. మేడ్చల్ జిల్లా కోర్టు పరిధిలో ఉన్న జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ అధికారిక పరిధిని మల్కాజిగిరి కోర్టుకు మార్చాలని కోరారు. ఈ మేరకు సీపీకి వినతిపత్రం అందజేశామని మల్కాజిగిరి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రాంచంద్రారెడ్డి తెలిపారు. 4 కిలోమీటర్ల దూరంలో ఉన్న జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధి మల్కాజిగిరి జిల్లా కోర్టు కాకుండా 26 కిలోమీటర్ల దూరంలో ఉన్న మేడ్చల్ జిల్లా పరిధిలో ఉండటంతోనే పోలీసులు, న్యాయవాదులు ఎదుర్కొంటున్న సమస్యలను సీపీ దృష్టికి తీసుకెళ్లినట్లు వివరించారు.

ప్రజా సమస్యలు పరిష్కరించాలని..



అల్వాల్ డీసీకి వినతిపత్రం అందచేస్తున్న బీజేపీ నేతలు

అల్వాల్: అల్వాల్ సర్కిల్ పరిధిలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని బీజేపీ ఆధ్వర్యంలో సోమవారం అల్వాల్ సర్కిల్ కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించి, ప్రజా సమస్యలపై డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డికి వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. అల్వాల్‌లో రెండు చెరువుల్లో గుర్రపుడెక్క వ్యాపించి దోమలకు నిలయంగా మారిందని, దోమల నివారణకు ఫాగింగ్ యూనిట్లను పెంచాలని, ప్రతి కాలనీలో కుక్కల బెడదను తగ్గించాలని, సర్కిల్‌లో ఉన్న పార్కులు అన్యాక్రాంతం కాకుండా చూడాలని, వీబీఆర్ గార్డెన్ నుంచి పంచశీల కాలనీ వరకు డివైడర్‌ను ఏర్పాటు చేసి మొక్కలను పెంచాలని, అక్కడక్కడ మిగిలిపోయిన రోడ్లను పూర్తి చేయాలని వారు వినతిపత్రంలో పేర్కొన్నారు. అసెంబ్లీ కో–కన్వీనర్ మల్లికార్జున్‌గౌడ్, డివిజన్ అధ్యక్షుడు అజయ్‌రెడ్డి, కార్తీక్‌గౌడ్, ఆంటోనీ రవికిరణ్, వెంకటేష్, మాధవ్, మాణిక్యరెడ్డి, మహేందర్‌రెడ్డి, సంతోష్‌గౌడ్, దేవేందర్, సుజాత, కరుణశ్రీ, వినయ్‌శంకర్, లక్ష్మణ్, మల్లికార్జునయాదవ్, మహేష్, కుమార్, శ్రీధర్, శ్రీనివాస్‌రావు, అనిల్, ఆనంద్, రామ్‌సింగ్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

సామాజిక అంశాలపై అవగాహన ఉండాలి



కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న గాయత్రి భార్గవి

బోడుప్పల్: చిన్నతనం నుంచి విద్యార్థులు సామాజిక అంశాలపై అవగాహన కలిగి ఉండాలని నటి, వ్యాఖ్యాత, విద్యావేత్త గాయత్రి భార్గవి అన్నారు. బోడుప్పల్‌లోని కిరణ్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో సోమవారం విద్యార్థుల్లో విశ్వాసం అనే అంశంపై జరిగిన కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించేలా సామాజిక అంశాలపై అవగాహన కలిగేలా అనేక అంశాలను అద్భుతంగా ప్రదర్శించారన్నారు. చంద్రయాన్–3, సోలార్ పద్ధతి, సీతాకోక చిలుకల పునరుత్పత్తి వంటి అంశాలు ఎంతగానో ఆకట్టుకున్నాయన్నారు. మార్పును స్వాగతించాలని, సామాజిక అంశాలపై శ్రద్ధ పెంచాలని ఆమె సూచించారు. పాఠశాల వ్యవస్థాపకులు రితేష్, ప్రధానోపాధ్యాయులు కస్తూరిరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బస్సు సౌకర్యం కల్పించాలని వినతి

గౌతంనగర్: సికింద్రాబాద్ నుంచి వయా గౌతంనగర్ మీదుగా ఈసీఐఎల్ వరకు బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతూ.. గౌతంనగర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు కిరణ్ పట్నాయక్ ఆధ్వర్యంలో సోమవారం సికింద్రాబాద్ ఆర్టీసీ రిజనల్ మేనేజర్ భీమ్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందచేశారు. సానుకూలంగా స్పందించిన ఆయన బస్సు సౌకర్యం కల్పనకు తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గౌతంనగర్ కాలనీవాసులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో సమస్యలు పరిష్కరిస్తాం



సమస్యలు తెలుసుకుంటున్న కార్పొరేటర్

మల్కాజిగిరి: నేరెడ్‌మెట్‌లోని ప్రభుత్వ పాఠశాలలో పూర్వవిద్యార్థుల సమావేశం జరిగింది. సోమవారం జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక కార్పొరేటర్ శ్రవణ్ హాజరయ్యారు. ప్రధానోపాధ్యాయుడు గోపాల్‌ను పాఠశాలలో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బోరు పనిచేయడం లేదని, ప్రహరీ సరిగ్గా లేకపోవడంతో రాత్రిపూట మందుబాబులులోనికి వస్తున్నారని, టాయిలెట్స్ కూడా సరిగ్గా లేవని ఆయన దృష్టికి తీసుకొచ్చారు. నిధులు లేక ఇబ్బందులు ఎదురౌతుండటంతో పూర్వ విద్యార్థులతో కమిటీ ఏర్పాటు చేసి దాతల సహకారం తీసుకుంటామని, ప్రభుత్వం తరుపున కూడా తన వంతు కృషి చేస్తానన్నారు.

ఆకట్టుకున్న నృత్య ప్రదర్శన



మల్కాజిగిరి: మల్కాజిగిరి గాంధీ పార్కులో అభి నృత్యశాల ఆధ్వర్యంలో మల్కాజిగిరి గాంధీపార్కులో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు రామక్రిష్ణ ఏర్పాటు చేసిన కూచిపూడి నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది. నిర్వాహకురాలు షెర్లి మరియా పారక్ మాట్లాడుతూ.. భారతదేశ సంస్కృతి సాంప్రదాయాలను ప్రాశ్చాత్య దేశాల్లో సైతం గౌరవిస్తూ.. కళలను ప్రోత్సహిస్తున్నారన్నారు. మన దేశంలో కూడా కళలు అంతరించి పోకుండా గుర్తు చేసేందుకు ఇలాంటి ప్రదర్శనలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. కార్పొరేటర్ శ్రవణ్, బ్రహ్మకుమారి రాజుదీదీ, జయలక్ష్మి, శివానందశర్మ, అరుణ్‌శర్మ, అభిషేక్ పాల్గొన్నారు.

ఇండస్ట్రియల్ ఏరియాలో ఇబ్బందులను పరిష్కరిస్తాం



మాట్లాడుతున్న మర్రి రాజశేఖర్‌రెడ్డి

మల్కాజిగిరి: మౌలాలి ఇండస్ట్రియల్ ఏరియా (ఐలా మౌలాలి)లో ఉన్న ఇబ్బందులను పరిష్కరిస్తామని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ.. ఇండస్ట్రియల్ ఏరియాకు సమీపంలో ఉన్న నూ శ్రీనగర్‌కాలనీ ప్రజలు నీరు, గాలి కాలుష్యం బారిన పడుతున్నారని ప్రజలు ఫిర్యాదు చేశారన్నారు. పరిశ్రమల నిర్వాహకులకు ఎలాంటి సూచనలు జారీ చేశారని అధికారులను ప్రశ్నించారు. చాలా ఏళ్లుగా సమస్య ఉంటే పట్టించుకోకపోవడం తగదన్నారు. పరిశ్రమల నిర్వాహకులు నిబంధనలు పాటించేలా చూడాలన్నారు. ఇంజినీరింగ్, జలమండలి, పొల్యూషన్‌బోర్డు అధికారులందరూ సమన్వయంతో పనిచేసి సమస్య పరిష్కారానికి తగిన ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. ఐలా అభివృద్ధికి ఎలాంటి చర్యలు తీసుకోవాలో చెబితే తనవంతు సహకారాన్ని అందిస్తానన్నారు. ఐలా కమిషనర్ తుల్యానాయక్, చైర్మన్ సత్యనారాయణరాజు అధికారులు పాల్గొన్నారు.

రైల్వే ఓవర్ బ్రిడ్జిని ఏర్పాటు చేయాలని వినతి



మల్లాపూర్: మల్లాపూర్ ఎన్ఎఫ్‌సీ ఆర్వోబీ (రైల్వే ఓవర్ బ్రిడ్జి) పనులను త్వరితగతిన చేపట్టాలని జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మికి మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి వినతిపత్రం అందజేశారు. అశోక్‌నగర్, నెహ్రూనగర్ ప్రధాన రహదారి గుంతలమయమైందని హెచ్ఆర్‌డీ నిధులచే రోడ్డు వేయాలని మేయర్‌ను కార్పొరేటర్ కోరారు. అప్పటి అవసరాల కోసం 45 ఏళ్ల క్రితం నిర్మించిన బ్రిడ్జి, ప్రసుత్తం వాహనాలు పెరగడంతో నిత్యం గంటల కొద్ది ట్రాఫిక్‌జామ్ అవుతుందన్నారు. త్వరిగతిన ఎన్ఎఫ్‌సీ ఆర్‌ఓబీ బిడ్జిని ఏర్పాటు చేయాలని మేయర్‌ను కోరారు. డివిజన్ పరిధిలోని డ్రైనేజీ, మ్యాన్‌హోల్స్ నుంచి తీసిన మట్టిని తొలగించడంలో జలమండలి అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తున్నారని పేర్కొన్నారు. సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని కోరగా.. దీనికి నగర మేయర్ సానుకులంగా స్పందించారన్నారు.

బీజేపీ నారి శక్తి వందన్ ర్యాలీ



రాష్ట్ర మహిళా మోర్చా ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహిస్తున్న నేతలు

ఉప్పల్: ప్రధాని నరేంద్ర మోదీ మహిళా పక్షపాతి అని రాష్ట్ర బీజేపీ మహిళా మోర్చా అధ్యక్షురాలు మేకల శిల్పారెడ్డి అన్నారు. మల్కాజిగిరి పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించి ప్రధానికి గిఫ్ట్‌గా ఇవ్వడానికి ఇక్కడి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. మరోసారి దేశ ప్రధానిగా చూడాలని ఇక్కడి ప్రజలు, మహిళలు వేచి చూస్తున్నారన్నారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం మహిళా మోర్చా ఆధ్వర్యంలో ఉప్పల్ కమాన్ నుంచి ఉప్పల్ చౌరాస్తా వరకు నారి శక్తి వందన్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ.. పార్టీలు, కులమతాలకు అతీతంగా మహిళల అభివృద్ధే లక్ష్యంగా దేశంలో ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టి అమలు చేసిన ఏకైక నేత అని కొనియాడారు. స్వచ్ఛభారత్‌లో భాగంగా మహిళ ఆత్మగౌరవాన్ని కాపాడటానికి దేశంలోని అన్ని ప్రాంతాల్లో లక్షలాది టాయిలెట్స్ నిర్మించారని గుర్తు చేశారు. ట్రిబుల్ తలాక్‌ను తొలగించి ఎంతో మందికి ఆప్తుడయ్యాడన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజిగిరిలో కాషాయ జెండాను ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. కార్పొరేటర్లు బండారు శ్రీవాణి, కక్కిరేణి చేతన, ఉపాధ్యక్షురాలు మాధవి, అనితా పద్మారెడ్డి, జ్యోతి, మంజుల, సంధ్య, లావణ్య తదితరులున్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు స్థలం కేటాయించాలని వినతి



వినతిపత్రం అందజేస్తున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు

అల్వాల్: నేరేడ్‌మెట్‌లోని మల్కాజిగిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు స్థలం కేటాయించాలని అధ్యాపకుల బృందం సోమవారం ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. 2013లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రారంభమైందని, ఇప్పటివరకు సొంత స్థలం లేకపోవడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, కళాశాలకు స్థలం ఉంటే విద్యాభివృద్ధికి ఉపయోగపడుతుందన్నారు. కళాశాలకు అదనపు గదులకు ఎమ్మెల్యే స్పెషల్ డెవలప్‌మెంట్ కింద నిధులు మంజూరు చేసినందుకు వారు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.శైలజ, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బండి రాజు, తెలంగాణ ప్రభుత్వ డిగ్రీ కళాశాలల ప్రధాన కార్యదర్శి డాక్టర్ బ్రిజేష్, డాక్టర్ ఎస్.రమేష్, చంద్రయ్య, జగన్, రవీందర్ తదితరులున్నారు.

భద్రతపై అవగాహన



మల్లికార్జున్‌నగర్ కాలనీలో ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ఎస్సై వెంకటయ్య

మల్లాపూర్: కాలనీల్లో అనుమానాస్పందంగా వ్యక్తులెవరైనా కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్సై వెంకటయ్య కాలనీవాసులకు సూచించారు. సోమవారం మల్లాపూర్ డివిజన్ పరిధిలోని మల్లికార్జున్‌నగర్ కాలనీలో భద్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పరమేశ్వర్‌రెడ్డి, అశోక్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, ధనుంజయ, అనిల్‌కుమార్, రమేష్, సైదులు, ఈశ్వర్, మధుసూదన్‌రెడ్డి, కృష్ణ, మణెమ్మ పాల్గొన్నారు.